నేటి దినపత్రిక
# సూర్య
సోమవారం
25 డిసెంబర్
2023
పేజీలు 8
పల్నాడు జిల్లా


## మీ ఓటుతో... చరిత్ర తిరగ రాయండి



**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు పాశుపతాస్త్రం ఈ అస్త్రంతో చరిత్రను తిరగరాసే సత్తా మహిళలకే ఉందని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఉద్వేగ ప్రసంగం చేశారు. ఆదివారం దాచేపల్లి నగర పంచాయతీలో జగనన్న కాలనీలో పట్టాల పంపిణీ కార్యక్రమం సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరిగిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేశారు. సుమారు 3471 కోట్ల రూపాయలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. రానున్న 15 నుంచి 20 రోజులలో మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా మెడికల్ మిగతా 3వ పేజీలో

- ఎంతకాలం కులం, మతం పేరుతో రాజకీయాలు చేస్తారు
- కులం కంటే గుణం గుణం గొప్పది.
- మతం కంటే మానవత్వం మిన్న
- పనిచేసే ఎమ్మెల్యే కావాలా.. పనికిరాని ఎమ్మెల్యే కావాలా..
- నియోజకవర్గాన్ని రూ. 3471 కోట్లతో అభివృద్ధి చేశా
- రానున్న ఎన్నికల్లో మంచి తీర్పు ఇవ్వండి.. చరిత్ర రాయండి
- దాచేపల్లిలో ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఉద్వేగ ప్రసంగం










### కన్సల్టెన్సీల వలలో
## పడుతున్న విద్యార్థులు

- నకిలీ విద్యా సర్టిఫికెట్లతో విదేశాలకు పంపిస్తామంటూ మోసాలు
- లక్షల్లో వసూళ్లు
- ఇటీవల నరసరావుపేటలో ఒక కన్సల్టెన్సీ సీజ్

ఇతరులను చీటింగ్ చేయడానికి మనం సిద్ధపడితే.. మనల్ని మోసం చేయడానికి వంద మంది ప్రయత్నం చేస్తారు. ఈజీ మనీ.. ఈజీగా ఉద్యోగాలు అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు కన్సల్టెన్సీల వైపు పరిగెడితే కుప్ప కూలటం తథ్యం..

– నరసరావుపేట మేజర్ న్యూస్

అర్హత లేకపోయినా విదేశీ విద్య, ఉద్యోగం ఇప్పిస్తామని కొన్ని కన్సల్టెన్సీలు నకిలీ పట్టాలను పుట్టిస్తున్నాయి. లక్షల్లో ప్యాకేజీలు తీసుకుంటూ నకిలీ సర్టిఫికెట్లు తయారుచేసి విదేశాల్లో సాఫ్ట్వేర్ ఉద్యోగాలకు పంపిస్తామంటూ మోసానికి పాల్పడుతున్నారు. ఇటీవల దేశవ్యాప్తంగా ఈ తరహా అనేక కేసులు నమోదు అవుతున్నాయి. పల్నాడు జిల్లా నరసరావుపేటలో ఎకో కన్సల్టెన్సీ పేరుతో కల్పిత కన్సల్టెన్సీ సంస్థను పోలీసులు సీజ్ చేశారు. నిర్వాహకుడు హరిబాబుని గ్రేటర్ చెన్నై పోలీసులు అరెస్టు చేశారు. విద్యార్థులు, వాళ్ళ తల్లిదండ్రులను మోసం మిగతా 3వ పేజీలో

## పల్నాడులో ఆపరేషన్ అసమ్మతి



- దిద్దుబాబు చర్యలకు దిగిన ప్రధాన పక్షాలు
- కేడర్ ప్రత్యర్థి పార్టీ వైపు వెలతారన్న భావన
- గ్రూపు తగాదాలు ఉన్న చోట వాలుతోన్న అగ్ర నేతలు
- పార్టీకి దూరంగా ఉన్న వారితో పిలిచి మాట్లాడుతున్న లోకేష్
- అభ్యర్థి ఎవరైనా గెలిపించండి.. మీకు నేనున్నానని అభయం
- అవసరమైతే కొత్త సారధులను ఏర్పాటుకు ప్రయత్నిస్తా..?

3 లో

సూపర్ లీడ్: రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతున్న తెలుగుదేశం పార్టీ అన్ని అస్త్రాలను సిద్ధం చేస్తుంది. ఇప్పటి వరకు అనేక లోటు పాట్ల పై అధ్యయనం చేసిన పార్టీ అధిష్టానం పార్టీకీ దూరంగా ఉన్న కమ్మ సామాజిక వర్గంలో ఎవరు అసమ్మతి,అసంతృప్తిగా ఉన్నారన్న విషయంపై 'ఆపరేషన్ అసమ్మతి'పేరిట దిగ్దుబాటు చర్యలకు పూనుకుంది. ఇప్పటికే అనేక నియోజకవర్గాలలో పార్టీలో నెలకొన్న పరిస్థితులను అధ్యయనం చేసిన లోకేష్ అసలు ఎక్కడ లోపమెక్కడుంది దానిపై దృష్టి పెట్టారు.ఈ నేపథ్యంలో పార్టీకి అండదండలు ఉండాల్సిన కమ్మ సామాజిక వర్గం నేతలే పార్టీకీ దూరంగా ఉండటం వారు ఇతోధికంగా వైసిపి సహారించడం కారణంగానే టిడిపి అక్కడ మైనస్‌గా కనిపిస్తుందన్న రిపోర్టులు వచ్చిన తరుణంలో ఆయా నియోజకవర్గాలకు చెందిన వారితో మాట్లాడి విజయం సాధించాలని భావిస్తున్నారు.

నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా

## కారంపూడి మండల యువజన అధ్యక్షుడిగా చిలుకూరి చంద్రశేఖర్ రెడ్డి



కారంపూడి, మేజర్‌న్యూస్: కారంపూడి మండల యువజన అధ్యక్షుడుగా చిలుకూరి.చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం నియమితులయ్యారు. మాచర్ల నియోజ కవర్గ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పిన్నెల్లి వెంకట రామిరెడ్డి, మండల యువజన అధ్యక్షుడిగా మూడవసారి చిలుకూరు చంద్ర శేఖర్ రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా చిలుకూరు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. నా పైన నమ్మకంతో ఈ పదవి అప్పగించిన మాచర్ల ఎమ్మెల్యేకి , వారి తమ్ముడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకంతో మూడవసారి మండల యువజన అధ్యక్షుడు కావడానికి కారణం కారంపూడి మండల యువత సహకారంతోనే నేను ఈ స్థాయిలో ఉన్నానని ఆయన తెలియజేశారు. కాబట్టి నాపై నమ్మకంతో ఈ పదవి అప్పగి ంచినందుకు ప్రతి ఒక్క కార్యకర్తకు నా వంతు పూర్తి సహకారం అందిస్తానాని తెలిపారు.

## ఘనంగా పెరియార్ రామస్వామి 50 వ వర్ధంతి



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి పట్టణంలో ని ఐదు లాంతర్ల సెంటర్ లో బీసీ సంఘాల ఆధ్వర్యంలో పెరియార్ 50వ వర్ధంతి సంద ర్భంగా పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా బీసీ సంఘ నాయకులు మాట్లాడుతూ... బ్రాహ్మణేతరుల నుండి బహుమతులు, విరాళాలను బ్రాహ్మణులు అనుభవిస్తున్నారని, అయితే సాంస్కృతిక, మత పరమైన విషయాలలో బ్రాహ్మణేతరులను వ్యతిరేకిస్తూ వివక్ష చూపుతు న్నారని, బ్రాహ్మణేతరులు ద్రావిడులను లొంగదీసుకోవడం ఏమిటని ఆయన ప్రశ్నిం చారు. పెరియార్ హేతువాదం, ఆత్మగౌరవం, మహిళల హక్కులు, కుల నిర్మూ లన సూత్రాలను ప్రచారం చేశారన్నారు. తను దక్షిణ భారతదే శంలోని బ్రాహ్మ ణేతర ద్రావిడ ప్రజల దోపిడీ అట్టడుగున చేయడాన్ని వ్యతిరేకి ంచాడని అన్నా రు.ఈ కార్యక్రమంలో కంటు వెంకట్రామయ్య, గుంజి విజయ్ కుమార్, కుమ్మరి దస్తగిరి, షేక్ చిన్న షరీఫ్, పిక్కలి రత్తయ్య, మల్లా వెంకటే శ్వర్లు, చిం కా అంకమ్మరావు, పిక్కలి శివ, గుంటూరు గోవిందు పాల్గొన్నారు.

## బీసీ సంఘం పట్టణ ఉపాధ్యక్షులుగా అనంతుల శ్రీనివాసరావు



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్: బీసీ సంక్షేమ సంఘం పట్టణ ఉపాధ్యక్షులుగా అనంతుల శ్రీనివాసరావు నియమితులయ్యారు. పట్టణంలోని షాదీఖా నాలో జరిగిన బిసి సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశంలో నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షులు యామ మురళి,రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీనివాసరావు,పట్టణ అధ్యక్షులు యడవల్లి ఏడుకొండలు గౌడ్ చేతులమీదుగా అందచేశారు.ఈ సందర్భంగా అనంతుల శ్రీనివాసరావు మాట్లాడుతూ బీసీలు యొక్క ఐక్యత కొరకు కృషి చేస్తానని తీసేస్తానని,నాకు ఇచ్చిన పదవిని బాధ్యతగా నిర్వహిస్తానని తెలియజేశారు.

## రాజేష్ నాయుడుని కలిసిన కందుల శ్రీకాంత్



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ జన విభాగం పట్టణ అధ్యక్షునిగా నియమితులైన కందుల శ్రీకాంత్ ఆదివారం పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ ఇన్ ఛార్జి మల్లెల రాజేష్ నాయుడు ని మర్యాద పూర్వకంగా కలిశారు. రాజేష్ నాయుడుకి పుష్పగు చ్ఛం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ కు రాజేష్ నాయుడు మిఠాయి తినిపించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

# ప్రతి పల్లె ఆరోగ్యంగా ఉండటమే మా ట్రస్ట్ లక్ష్యం







- కాట్రపాడు గ్రామంలో మీ కోసం మీ చింతలపూడి కార్యక్రమం
- 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు
- ఉచిత పరీక్షలతో పాటు ఉచిత మందులు పంపిణీ
- మారుమల గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంపు పెట్టడం ఆనందమన్న గ్రామ పెద్దలు
- చింతలపూడి బ్రదర్స్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్, మాజీ సర్పంచ్‌లు

దాచేపల్లి, మేజర్‌న్యూస్: దాచేపల్లి మండలం కాట్రపాడు గ్రామంలో చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్, పల్నాడు హాస్పిటల్స్ ఆధ్వర్యంలో పల్నాడు హాస్పిటల్స్ అధినేత చింతల పూడి శ్రీనివాసరావు ఆదేశాలతో డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ రమ్యహారిక దంపతులు ఆదివారం నిర్వహించిన మీ కోసం – మీ చిం తలపూడి ఉచిత మెడికల్ క్యాంపు కార్యక్రమంకు మెగా స్పందన లభించింది. ఈ సందర్భంగా హాస్పిటల్స్ వైద్యులు కాట్రపాడు గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. బి.పి, షుగర్, రక్త పరీక్షలు, ఎముకల సాంద్రత, ఈసీజి మొదలగు పరీక్షలను నిర్వహించారు. సుమారు 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను అందించారు. అలాగే వాతావరణ మార్పులకు అను గుణంగా తీసుకోవా ల్సిన జాగ్రత్తలపై తగిన సలహాలు, సూచనలు అందిం చారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వారిలో గైనకా లజీ, జనరల్, పిడియాట్రిక్స్ వైద్యులు గోరంట్ల బిందు మాధవి, బట్టు శ్రీ మాధురి, పంచాల సందీప్ లు, సిబ్బంది ఉన్నారు. వైద్య పరీక్షలు చేపించు కొనుటకు వచ్చిన గ్రామస్తులకు పులిహోర ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాట్రపాడు గ్రామ సర్పంచ్ శ్రీనివాసరాజు, మాజీ సర్పంచ్ మనోహర రాజు, ప్రసా దరాజు, మాజీ సర్పంచ్ నరసరాజు, మాజీ ఎం.పి.టి.సి ప్రభాకరరాజు, డీలర్ సుబ్బరాజు, మాజీ మునుసుబు తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు, రామ రాజు, తవ్వా శ్రీనివాసరావు, చింతల పూడి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## శాంతా క్లాజ్ వేషలో న్యాయవాది "జొన్నలగడ్డ విజయ్ కుమార్



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: "క్రిస్మస్ పండుగ వేళల్లో సహజంగా శాంతా క్లాజ్ గుర్తుకు వస్తాడు...నిరుపేదలు...చిన్నారులకు బహుమతులు ఇస్తూ వారి ముఖంలో చిరునవ్వులు.., ఆనందాన్ని నింపుతూ.. సందడే సందడి చేస్తుంటాడు..ఆకాశం నుంచి గుర్రపు బగ్గీ లో ఇంటిముందుకొచ్చి బహుమతులు ఇస్తుంటాడు.." అయితే సత్తెనపల్లి లో జై భీమ్ రావు భారత్ పార్టీ(జేబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ వినూత్నంగా శాంతా క్లాజ్ వేషంలో బుల్లెట్ బండెక్కి పురవీధుల్లో తిరుగుతూ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఒక రాజకీయ నాయకుడిగా ప్రజల సమస్యలపై నిత్యం గళమెత్తే జొన్నలగడ్డ వినూత్నంగా శాంతా క్లాజ్ వేషంలో బుల్లెట్ బండి ఎక్కి ప్రజలను పలకరించుకుంటూ వెళుతుండటంతో చూపరులను అలరించారు. ఈ నేపథ్యంలో పట్టణములోని మాస్టిన్ కాలనీలో బొంత పద్మ, మద్దు మల్లేశ్వరి, వన్యకపు స్వామి, బుల్లా కెజియరాణి, గోసుల దుర్గ, ముప్పాళ్ళ మండలం బొల్లవరం గ్రామానికి చెందిన బక్క వెంకాయమ్మ ఆరు కుటుంబాలు పండుగ జరుపుకునేందుకు నిత్యావసర సరుకులు, నూతన వస్త్రాలు అందజేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ... ప్రపంచం మొత్తం జరుపుకునే పండుగ క్రిస్మస్ పండుగని ప్రేమ, శాంతి, సమాధానం... ఇదే క్రిస్మస్ ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రతి పేదవాని గృహంలో ఆనందాన్ని పంచాలని పార్టీ అధినేత జడ శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు సత్తెనపల్లి లో పేదలకు సరుకులు, నూతన వస్త్రాలు అందజేశానని తెలిపారు. కాలనీలో చిన్నారులకు చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు.. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మాతంగి సుధాకర్ రావు, నాయకులు వర్ల వెంకటేశ్వర్లు, జడ కమల్ కుమార్, మహంకాళి వెంకటరావు, నందిగం గురవయ్య, చిట్టిబాబు, చెన్నంశెట్టి రామకృష్ణ, బొక్క భాస్కరరావు, కొరబండి రాబర్ట్ పాల్గొన్నారు.

## తెలుగుదేశం అధికారంలోకి రాగానే పేదలకు మెరుగైన వైద్యం: ప్రత్తిపాటి



యడ్లపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తీసుకొస్తామని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు హామీ ఇచ్చారు. అన్నివర్గాల వారికి మెరుగైన వైద్యసేవలు వారి చెంతనే లభించేలా వైద్యఆరోగ్య వ్యవస్థను పునరుద్ధరిస్తామని ఆయన పేర్కొన్నారు. మండల కేంద్రమైన యడ్లపాడులో కాటూరి వైద్య కళాశాల, ఆస్పత్రి సౌజన్యంతో గ్రామ తెలుగుదేశం పార్టీ, నెక్ట్స్ జనరేషన్ సేవ్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. వైద్య శిబిరాన్ని ప్రారంభి ంచిన ప్రత్తిపాటి పరీక్షలు చేయించుకున్న రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ యడ్లపాడు తెలుగుదేశం పార్టీ కమిటీ, నెక్ట్స్ జనరేషన్ సేవ్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ప్రజలు ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి సాధిస్తుందన్నారు. మండలాల వారీగా గ్రామాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే మంచి ఆశయంతో నెక్ట్స్ జనరేషన్ సేవ్ ఆర్గనైజేషన్ సంస్థ ప్రతినిధి శివరామకృష్ణ ఎంతో ఉత్సాహంగా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారని కొనియాడారు. అనంతరం రాష్ట్రంలో జగన్ రెడ్డి సర్కారు వైద్యవ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న విడదల రజిని తమ చిలకలూరిపేట నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారని చెప్పుకోవడానికే సిగ్గుచేటుగా ఉందన్నారు. తెలుగుదేశం – జనసేన ప్రభుత్వం రాగానే రాష్ట్రంలో ప్రతి పేదవాడి ఆరోగ్యానికి భరోసా ఇచ్చేలా వైద్యఆరోగ్య వ్యవస్థను తిరిగి బలోపేతం చేస్తామని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.కార్యక్రమంలో జనసేన నాయకులు తోట రాజా రమేష్ మాట్లాడుతూ అధికారం ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల కోసం వారి కష్టనష్టాల్లో పాలుపంచుకుంటున్న తెలుగుదేశం, జనసేన పార్టీలను ప్రజలు ఆదరించాలని కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెదేపా–జనసేన ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు రాష్ట్రంలో మంచి ప్రభుత్వం ఏర్పడేలా తమవంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎడ్లపాడు మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, ఎడ్లపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోపూరి రామారావు మరియు మండలనాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## మీ ఓటుతో.. చరిత్ర తిరగ రాయండి

(మొదటి పేజీ తరువాయి)

కళాశాలను ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. పల్నాడుకే మణిహారంగా కీర్తింపబడుతున్న మెడికల్ కళాశాల నా హయంలో రావడం నేను ఎప్పుడూ చేసుకున్న అదృష్టం అన్నారు. సాగు తాగునీటికి ఇబ్బందులు లేకుండా అనేక చర్యలు తీసుకున్నామన్నారు. కృష్ణా జలాలను ప్రతి ఇంటికి చేరవేసే విధంగా పైప్ లైన్ల నిర్మాణం భయపడుతున్నట్లు తెలిపారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరాయంగా చేస్తున్న ఎన్నుకోవాల్సిన బాధ్యత మీదే నన్నారు. ఎన్నికలు వస్తున్నాయి అంటే అనేకమంది అనేక రకాలుగా వస్తారని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇటీవల రాజకీయాల్లో అనేక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని వీటిని ఎల్లప్పుడూ గమనంలో ఉంచుకోవాలన్నారు. కుల రాజకీయాలు చేసే విష సంస్కృతి వచ్చిందన్నారు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న రెడ్డి కమ్మ కాపు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అని చెప్పుకొని ఎంతకాలం రాజకీయాలు చేస్తాం. మంచి మనసున్న ప్రజల్లో ఎందుకు విష బీజాలు నాటుతున్నారు. ఇలాంటి వారి పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అభివృద్ధి చేసే ఎమ్మెల్యేలు కావాలా... పనికిరాని ఎమ్మెల్యేలు కావాలా.. మీరే నిర్ణయించుకోవాల్సిన సమయం వచ్చింది అన్నారు. పుట్టించేటప్పుడు అవన్నీ తీసుకొని వచ్చామా.. దేవుడు పుట్టించారు... ఎవరెవరు ఇళ్లల్లో వాళ్ళు పుట్టారు... ఇంకెందుకు భేషజాలు.. కుల రాజకీయాలు... ఇవన్నీ పక్కన పెట్టండి... మంచి చేసే వారికి మీ దీవెనలు అందించండి. 2024 సార్వత్రిక ఎన్నికలలో మంచివారిని గెలిపించుకుని చరిత్ర తిరగరాసే బాధ్యత మహిళలు దేనే అన్నారు. ఎవరిని కుయుక్తులు పట్టిన పన్నిన మీరు మంచి వైపే నిలబడాలని సూచించారు. నాలుగున్నర ఏళ్ల వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలెం లో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. అనేక సంక్షేమ పథకాలు అందించారన్నారు. భారతదేశ చరిత్రలోనే మేనిఫెస్టోను అమలుపరిచిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. రానున్న ఎన్నికల్లో చేయటానికి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా సుమారు 1300 మందికి ఇళ్ల పట్టాలు అందజేశారు. పట్టాల పంపిణీ కార్యక్రమంలో సుమారు 3000 మంది మహిళలు పాల్గొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ కొవ్వూరు సుబ్బమ్మ సాంబయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎమ్మార్వో కరుణ్ కుమార్, జడ్పీటీసీ మూలగుండ్ల కృష్ణకుమారి ప్రకాష్ రెడ్డి, ఎంపీపీ జయశ్రీ, మాజీ చైర్మన్ మునగాల పున్నారావు, నడికుడి మాజీ సర్పంచ్ బుర్రి విజయకుమార్ రెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు జాకీర్ హుస్సేన్, మండల, పట్టణ వైసిపి కన్వీనర్లు కోట కృష్ణ, సుభాని తదితర నాయకులు పాల్గొన్నారు.

## కన్సల్టెన్సీల వలలో పడుతున్న విద్యార్థులు

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్న ఏం.హరిబాబు ను గ్రేటర్ చెన్నై పోలీసుల అరెస్ట్ చేశారు. నవంబర్ 16న చెన్నైలోని యుఎస్ కాన్సుల్ జనరల్ తరపున అసిస్టెంట్ రీజినల్ సెక్యూరిటీ ఆఫీసర్-ఇన్వెస్టిగేటర్ మెల్విన్ పేస్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అతన్ని అరెస్టు చేశారు. నకిలీ విద్యార్హత సర్టిఫికెట్లు సమర్పించిన పల్నాడు జిల్లాకు చెందిన హేమ్‌నాథ్ ను కాన్సులేట్ సిబ్బంది పట్టుకున్నారు. ఎఫ్-1 విద్యార్థి వీసా కోసం హరిబాబు సర్టిఫికెట్లు అందించారు. అరెస్టయిన హేమ్‌నాథ్.. అక్రమంగా అమెరికాకు వలస వచ్చి ఉద్యోగం వెతుక్కోవడమే తన అసలు ఉద్దేశమని వెల్లడించాడు. పలనాడు జిల్లాలో పోలీసుల కళ్ళు కప్పి అనేక కన్సల్టెన్సీలు నడుస్తున్నాయి. విదేశాల్లో ఉద్యోగాలు పట్ల విద్యార్థుల తల్లిదండ్రులకు ఉన్న మోజు కారణంగా కన్సల్టెన్సీల మోసాలకి గురవుతున్నారు.

**విద్యార్థులే టార్గెట్..**

తక్కువ గ్రేడ్ మార్కులు వచ్చిన విద్యార్థులను టార్గెట్ చేసి విదేశీ యూనివర్సిటీల్లో సీటు కోసం కావాల్సిన సర్టిఫికెట్లను అందిస్తానని కన్సల్టెన్సీగా నిర్వాహకులు ఆకర్షిస్తారు. నకిలీ సర్టిఫికెట్ల తయారీకి డీటీపీలో నైపుణ్యం కలిగిన యూనివర్సిటీల పేరుతో నకిలీ సర్టిఫికెట్లను తయారుచేసి ఒక్కొక్కటి రూ. 70 వేల నుంచి రూ . 1లక్ష వరకు విక్రయిస్తారు. కొందరు తెలిసే నకిలీ సర్టిఫికెటలు తీసుకుంటున్నా, మరి కొందరు విద్యార్థులు కన్సల్టెన్సీల మాయలో పడిపోతున్నారు. ఒరిజినల్ పట్టా అనుకుని మోసపోతున్నారు. తర్వాత విషయం తెలిసి ఆందోళన చెందుతున్నారు. దేశవ్యాప్తంగా నకిలీ గుర్తింపు లేని యూనివర్సిటీల లిస్టును కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. మరోవైపు నకిలీ పట్టాలు అందజేస్తున్న మూడు యూనివర్సిటీలను పోలీసులు ఇప్పటికే గుర్తించారు. కాబట్టి విద్యార్థులు ఇప్పటికైనా అర్హతకు మించి ఉద్యోగాల కోసం పాకులాడకుండా, కన్సల్టెన్సీల మోసాలకు బలి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.




# పల్నాడులో ఆపరేషన్ అసమ్మతి..!!

**నేటి దినపత్రిక సూర్యబ్యూరో, పల్నాడు జిల్లా** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బరిలో దిగుతోన్న తెలుగుదేశం పార్టీ విజయానికి అవసరమైన అన్నీ అంశాలను పరిగణలోకి తీసుకుంటుంది .ఇప్పటికే 175 నియోజకవర్గాలపై దృష్టి సారించిన టిడిపి అధినేత ఒక్కొ క్క నియోజకవర్గంలో జరుగుతోన్న పరిణామాలను సర్వే ద్వార తెలుసుకున్న నేపధ్యంలో అక్కడ కాయకల్ప చికిత్స చేయడానికి అగ్రనేతలను రంగంలోకి దించుతున్నట్లు సమాచారం అందుతోంది. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీకి తొలి నుంచి వెన్ను దన్నుగా ఉన్న కమ్మ సామాజిక వర్గంలో నేతలు కొన్ని నియోజకవర్గాలలో దూరంగా ఉండటం తెలుసుకున్నారు. అలాంటి నియోజకవర్గాల బాధ్యతను పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేశ్‌కు అప్పజెప్పినట్లుగా తెలుస్తోంది. అయితే పాద యాత్రకు ముందే ఇలాంటి నియోజకవర్గాలపై దృష్టి పెట్టిన లోకేష్ కొన్ని నియోజకవర్గాలలో ఎందుకు దూరంగా ఉన్నారన్న విషయంపై వారిని పిలిచి మాట్లాడినట్లు సమాచారం. పాద యాత్ర తరువాత జరుగుతోన్న సమీక్షలలో అనేక అంశాలపై చర్చ జరుగుతోంది.ఇదిలావుండగా, రాయలసీమ, కోస్తాంధ్ర, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో విస్తృతంగా సమీక్షలు చేస్తున్న నేపధ్యంలో ఆయా ప్రాంతాలకు వెళ్ళినప్పుడు చంద్రబాబు వారితో కూర్చుని మాట్లాడాలడలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అరెస్టుకు ముందు పల్నాడులో పర్యటించిన చంద్రబాబుకు జిల్లాలో జరుగుతోన్న పరిణామాలు ఆయన టూరులో ప్రస్ఫుటంగా కనిపించాయి. దీంతో కొందరు నేతకు మందలింపులు కూడా జరిగినట్లు వార్తలు వచ్చాయి. త్వరలోనే జిల&ఆలో చంద్రబాబు పర్యటనకు శ్రీకారం చుట్టఆలని భావిస్తున్నట్లు సమాచారం అందులోంది.రాష్ట్రంలో అత్యంత సమస్యాత్మకంగా ఉన్న పల్నాడు జిల్లా మళ్ళీ పాగా వేయాలంటే అనేక వ్యూహాత్మక ఎత్తుగడలు వేయాలని ఆ పార్టీ వ్యూహకర్త రాబిన్ శర్మ సూచించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆయ సలహా మేరకు చేపట్టిన బస్సుఉ యాత్ర సూపర్ సక్సెస్ అయిన నేపధ్యంలో మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని భావిస్తున్నారు. ఈ తరుణంలో పార్టీలో నెలకొన్న అసమ్మతి రాగాలను బుజ్జగించి పార్టీకి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రాబిన్‌శర్మ సూచించిన నేపధ్యంలో సర్వేల ప్రకారం ఎక్కడ అసమ్మతి ఉందో తెలుసుకుని అక్కడ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధినేత చంద్రబాబు పార్టీ అగ్రనేతలకు సూచించినట్లు తెలుసోంది. ఇదిలావుండగా, పార్టీకి ఇప్పటికే జిల్లాల వారీగా నివేదికలు తెప్పించుకున్న చంద్రబాబు పల్నాడులోని కొన్ని నియోజకవర్గాలపై సుధీర్ఘ చర్చ చేస్తున్నట్లు సమాచారం అందుతోంది.

**అభ్యర్థి ఎవరైనా గెలిపించండి..**
**మీకు నేనున్నానని అభయం:**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి వెన్నుదన్నుగా ఉన్న కమ్మ సామాజిక వర్గంలోని కొందరు నేతలు పార్టీకి ఎందుకు దూరమయ్యారు...కారణాలేమిటీ అన్న కోణంలో లోకేష& ఆరా తీస్తున్నట్లు తెలుసోంది. గతంలో ఒక జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కమ్మ సామాజిక నేతలను పిలిచి అడిగినట్లు తెలుస్తోంది. ఇందులో కొందరు ఇన్‌ఛార్జిల పోకడతో దూరంగా ఉన్నామని కొందరు కావాలనే ఇన్‌ఛార్జులు మమ్మల్ని టార్గెట్ చేసి ఇబ్బందులకు గురి చేశారని, మరో కొందరు ఆర్థిక లావాదేవీలు ఉన్న కారణంగా పార్టీకి దూరకంగా ఉన్నామని చెప్పుకొచ్చినట్లు సమాచారం. వారు చెప్పిన విషయాను పరిగణలోకి తీసుకున్న లోకేష్ ముందు పార్టీకి చేయండి అక్కడ ఇన్‌ఛార్జికాని, ఎమ్మెల్యే కాని చేయక పోతే డైరెక్టుగా నా వద్దకు రావాలని చూచినట్లు సమాచారం.

**గ్రూపు తగాదాలు ఉన్న చోట వాలనున్న అగ్రనేతలు :**

పార్టీలో గ్రూపు తగాదాలు ఉన్న నియోజకవర్గాలకు పార్టీ అగ్రనేతలను పంపించేందుకు అధినేత చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే సమస్య ఉన్న నియోజకవర్గాలకు సంబంధించిన అన్ని వివరాలను పరిగణలోకి తీసుకున్న అధిష్టానం ఆయా నియోజకవర్గాలలో తెలుసోంది. కాగా ఇప్పటికే కొందరు ఆయా నియోజకవర్గాలకు చెందిన నేతలు లోకేష్ కలిసి ఆయన దగ్గర మద్దతు తీసుకున్నట్లు పుకార్లు విన్పిస్తున్నాయి. కొందరైతే మాకే టిక్కెట్ దక్కే అవకాశం ఉన్నట్లు చెప్పుకుంటున్నారు. ఈనేపధ్యంలో కేడర్ కొంత అయోమయం ఉండే అవకాశం ఉంది.ఆరు మాసాల ముందే టిక్కెట్ల ప్రకటిస్తామని చెప్పిన అధినేత చంద్రబాబు 2024 జనవరి మాసాంతంలోగా అభ్యర్థులు లిస్టు ఫైనల్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొన్ని చోట్ల స్పష్టత నిచ్చారు. ఈనేపధ్యంలో రాజధాని జిల్లాగా ఉన్న పల్నాడు జిల్లాలో పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించినట్లు తెలుస్తోంది. ఏ చిన్న అవకాశం వచ్చినా వదలకూడాదని నిర్ణయించుకున్నట్లు తెలుసోంది. ఏది ఏమైనా పల్నాడు జిల్లాలో పూర్వ వైభవం తీసుకు రావాలంటే ముందుగా అసమ్మతి, అసంతృప్తులు లేకుండా చూసుకోవాలని పార్టీ వ్యూహకర్త రాబిన్ శర్మ సూచించినట్లు తెలుసోంది.

**అందరిని కలుపుకోని వెళ్ళాల్సిందే.**

గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతోన్న నేపధ్యంలో అన్నీ అంశాలలో సక్రమంగా ఉంటేనే విజయం వరిస్తున్న భావన అందరిలో కలగాలని లోకేష్ సూచించినట్లు తెలుస్తోంది.తన యువగళం పాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన సీనియర్లకు, నియోజవర్గం ఇన్‌ఛార్జిలకు సూచించినట్లు తెలుసోంది. అదే విధంగా ఇన్‌ఛార్జిలపై ఫిర్యాదు చేయడానికి వచ్చిన అనేక మంది నేతలకు కూడా సుతిమెత్తని హెచ్చరిలు చేస్తూ పార్టీ నిలబెట్టి అభ్యర్థిని గెలిపించి తీసుకురండి. మీకు పార్టీలో సరైన గుర్తింపు ఉంటుందన్న విషయాన్ని తెలియజేప్పినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా పార్టీ కి విజయం దక్కాలంటే ప్రత్యర్థులు వ్యూహాలకు ప్రతి వ్యూహాలు రచించడంతోపాటుగా పార్టీలో నెలకొన్న అసమ్మతిని కూడా చల్లారిస్తేనే విజయం ఉంటుందన్న సత్యాన్ని పార్టీ గహించింది. అందుకే రాష్ట్ర వ్యాప్తంగా సమస్య ఉన్న నియోజకవర్గాలపై అధిష్టానం దృష్టి పెట్టింది.

# లయోల పబ్లిక్ స్కూల్‌లో సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

గుంటూరు, మేజర్‌న్యూస్: నల్లపాడులోని లయోల పబ్లిక్ స్కూల్‌లో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి డిసెంబర్ 26 వ తేది ప్రారంభించనున్న నేపథ్యంలో అక్కడి ఏర్పాట్లను ఆదివారం రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి విడదల రజని, శాసనమండలి విప్ లేళ్ళ అప్పిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి, శాసనసభ్యులు మహమ్మద్ ముస్తఫా, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి విడదల రజని మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్రస్థాయిలో చేయటానికి అడుగులు ముందుకు వేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గుంటూరులో డిసెంబరు 26వ తేదీన లయోల పబ్లిక్ స్కూల్‌లో ప్రారంభించనున్నా రన్నారు. దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు అధికారులు శరవేగంగా చేపట్టడం జరుగుతున్నదని, ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం గ్రామస్థాయి నుంచి టాలెంట్‌ను వెలికితీసి, 15 సంవత్సరాల వయస్సు నుంచి 60 సంవత్సరాల వయస్సు ఉన్న వారి టాలెంట్ ను గ్రామస్థాయి నుంచి ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి వరకు పోటీలకు తీసుకెళ్లటానికి చక్కని ప్రణాళిక రూపొందించటం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల ఆరోగ్యం కోసం



వైద్యారోగ్య రంగాన్ని అభివృద్ధి చేస్తూ అడుగులు ముందుకు వేస్తున్నారన్నారు. శాసనమండలి విప్ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ నాలుగు నెలల కాలంలో రానున్నటువంటి సాధారణ ఎన్నికలు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ముఖ్యంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమాల దిశగా ప్రగతి పథాన పయనిస్తూ క్షేత్రస్థాయిలో ఉన్న పేదరికాన్ని తొలగించటానికి చేస్తున్నటువంటి ప్రయత్నం, ప్రజల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఉన్న స్థానాన్ని చూసి రాష్ట్రంలోని, దేశంలోని అన్ని పార్టీలు కలసి ఏదో ఒక విధంగా వైయస్. జగన్ మోహన్ రెడ్డి గారిని ఓడించాలని అందరూ కలిసి అడుగులు వేస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి డిసెంబరు 26వ తేదీ నల్లపాడు లోని లయోల పబ్లిక్ స్కూల్ గ్రౌండ్ నుంచి లాంఛనంగా ప్రారంభిచనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి లయోల పబ్లిక్ స్కూల్ కు ఉదయం 10 గంటలకు చేరుకుంటారని, 12 గంటల వరకు అన్ని విభాగాల్లోని క్రీడాకారులతో సమావేశం అవుతారన్నారు. శాసనసభ్యులు మహమ్మద్ ముస్తఫా మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆటల ద్వారా చైతన్యం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర ఆటలపోటీలను నిర్వహిస్తున్నారన్నారు. ఇటువంటి ముఖ్యమంత్రి దేశంలోనే లేరని, రాబోయే కాలంలోనూ ఇలాంటి ముఖ్యమంత్రి కావాలని అడుగులు వేస్తు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. నగరపాలకసంస్థ మేయరు కావటి శివనాగ మనోహర నాయుడు, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ లయోల పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో జరిగే కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా కూడ ప్రారంభించబోతున్నారు. లక్షలాది మంది యువకులు, స్పోర్ట్స్ పర్సన్స్ హాజరవుతున్నారు. క్రీడాకారులందరూ హాజరవుతున్నారన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఒలంపిక్స్ లో ఎక్కువ బంగారు పతకాలు సాధించిన చైన అభివృద్ధి సూచికగా ఉందన్నారు. రాష్ట్రంలో క్రీడలు అభివృద్ధి చెందాలని రాష్ట్ర ముఖ్యమంత్రి క్రీడలను అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్లు బాలవజ్ర బాబు , సజీలా, డీసీసీబి ఛైర్మన్ రతాంశెట్టి సీతారామాంజ నేయులు , గుంటూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ నిమ్మకాయల రాజ నారాయణ , గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ సాంబశివ రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి



నరసరావుపేట,మేజర్‌న్యూస్: రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆశిస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఇంటి వద్ద చేపట్టిన చండీయాగం,సుదర్శన నారసింహ హోమంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు,ఆయన సతీమణి సుధా రాజేశ్వరి ఆదివారం పాల్గొన్నారు.జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం గతంలో ఎన్నడూ ఎదుర్కోని విపత్తులు ఎదుర్కొంటోందన్నారు. ధరలు,పన్నుల బాదుడుతో ప్రజలు రోడ్డున పడ్డారన్నారు.జగనాసురుడి బారి నుండి రాష్ట్రాన్ని కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరూ పరితపి స్తున్నా రని, ఇలాంటి పరిస్థితుల్లో ఎదురయ్యే ఇబ్బందుల్ని అధిగమించడమే లక్ష్యం గా పూజా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల అనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గుంటూరు, కృష్ణ జిల్లాల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

**- జిల్లా కలెక్టర్ శివశంకర్**



నరసరావుపేట, మేజర్‌న్యూస్: క్రిస్మస్ పండుగని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ జిల్లా శివశంకర్ లోతేటి ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, ప్రేమ, కరుణ గొప్పతనాన్ని ఏసుక్రీస్తు తన బోధనలు ద్వారా విశ్వ మానవాళికి తెలియచేసారన్నారు. క్రీస్తు అనుసరించిన మార్గం ఎంతో ఆదర్శమన్నారు. యేసు క్రీస్తు ప్రపంచ సర్వమత శాంతి స్థాపన కొరకు పుట్టిన మహనీయుడు, గొప్ప శాంతి దూతన్నారు. శత్రువులను సైతం క్షమించమని చెప్పిన కరుణామూర్తి యేసు క్రీస్తు అని తెలిపారు. ఆయన చూపిన శాంతి మార్గంలో పయనించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. జిల్లాలోని క్రైస్తవ సోదరసోదరీమణులు అందరూ క్రిస్మస్ వేడుకలను ఘనంగా, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆయన కోరారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర శాసనమండలి ప్రభుత్వ విప్ జంగా



దాచేపల్లి, మేజర్‌న్యూస్: ప్రేమ, కరుణ ద్వారా మానవాళిలో ఆనందం నింపిన యేసు క్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని శాసన మండలి ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అన్నారు. తన జీవితమే ఒక సందేశంగా జీవించిన కరుణామయుడు యేసుక్రీస్తు అన్నారు. క్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ వేడుకలు ప్రజలు సుఖసంతోషాలతో ఆనందంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.


## వృద్ధులకు దుస్తుల పంపిణీ



చిలకలూరిపేట,మేజర్‌న్యూస్: చిలకలూరిపేట పట్టణంలోని 7వ వార్డులో ఉన్న కాసు వెంగళరెడ్డి మునిసిపల్ ప్రైమరీ స్కూలులో ఆదివారం మహేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం, దుస్తుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేష్ నాయుడు మాట్లాడుతూ మహేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం క్రిస్మస్ సందర్భంగా వృద్ధులకు సేవా కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ మహేష్, సీనియర్ నాయకులు తాళ్ల అంజిరెడ్డి , వార్డు కౌన్సిలర్ చెమిటిగంటి పార్వతీదేవి , నాదెండ్ల జడ్పిటిసి సభ్యులు కాట్రగడ్డ మస్తాన్ రావు, పంగులూరి వెంగళ రాయుడు, వెంకటేశ్వరరావు, కుంట కోటేశ్వరరావు, అభిలాష్ , పలువురు నాయకులు పాల్గొన్నారు.

# అరాచక అవినీతి ప్రభుత్వాన్ని అంతమొందించాలి

## మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: వైకాపా ప్రభుత్వం నియంతృత్వ పరిపాలన సాగిస్తూ పేద ప్రజలను అడుగడుగునా మోసం చేస్తుందని, ఇలాంటి అరాచక అవినీతి ప్రభుత్వాన్ని అంతమొందించాలని పెద్దకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ వైకాపా వైఖరిపై ధ్వజమెత్తారు. అచ్చంపేట మండలంలోని మాదిపాడు గ్రామంలో ఆదివారం శ్రీధర్ పర్యటించారు. గ్రామ వీధుల్లో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకా పా పార్టీ శాసన సభ్యులు ,నాయకులు జనం డబ్బులు ఇస్తే చాలు మా వెనుక వస్తారనే అపోహలో వున్నారని పేర్కొన్నారు.సెమి క్రిస్మస్ పేరుతో చర్చిల వద్ద ఏసు ప్రభు జన్మదిన వేడుకలు జరపకుండా... వైకాపా నాయకులు జగన్ పుట్టిన రోజు చేస్తున్నారని అది ఎంత వరకు సమంజసం ప్రశ్నించారు. ప్రజలను ఏ విధంగా మోసం చేస్తున్నారో అదే విధంగా దేవున్ని కుడా మోసం చేయటానికి శంకరావు సిద్ధ పడ్డారని ఆరోపించారు.ఈ 4,5 సంత్సరాలలో ఇసుక లో అక్రమంగా సంపాదించిన సంపదతో ప్రతి ఒక్క చర్చి వద్ద సెమి క్రిస్మస్ వేడుకలు జరుపుతామని మోసపూరితమైన మాటలు చెప్పి జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు జరపటం ప్రజలం దరూ గమనిస్తూనే ఉన్నారని తెలిపారు .ఇలాంటి కార్యక్రమాలు చేయటం యస్సీ సామాజక వర్గానికి చెందిన వారిని మోసం చేయటం కాదా అని ప్రశ్నించారు. అంగన్వాడిలకు న్యాయ పరమైనటువంటి సమస్యలను పరిష్కరించకుండా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు .తెలుగుదేశం పార్టీ హయంలో అంగన్వాడిల కష్టాన్ని, సేవను గుర్తించి 4200 వేతనం పొందుతున్న అంగన్వాడిలకు 6300 పెంచి మొత్తం 10500 చేసారు. వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత అంగన్వాడిలకు కష్టాలు మొదలయ్యాయని .పెరిగిన ఖర్చులకు అనుగుణంగా వారి జీతాలు పెంచలేదని వైకాపాను దుయ్యబట్టారు. జగన్ మోహన్ రెడ్డి ప్రతి పక్షంలో వున్నప్పుడు అంగన్వాడిలకు మాయ మాటలు చెప్పి, అధికారం లోకి వచ్చిన తర్వాత వారి యెక్క డిమాండ్స్ ను పూర్తి విస్మరించిందని అన్నారు. వైకాపా అవినీతి అరాచక పాలనను అందరూ కలిసి సంఘటితంగా అంతమొందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నందిగాం ఆశీర్వాదం, నల్ల మేకల వెంకటేశ్వర్లు, వలివేటి ధర్మారావు ,పెనుముచ్చు రామకృష్ణ ,మద్దిరాల గంగాధర్, సరిపూడి నాగేశ్వరావు,కొండవీటి శ్రీనివాసరావు,ఏపూరి లక్ష్మీ నారాయణ ,గడ్డిపర్తి సముద్ర , మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సాధనకు ఐక్య పోరాటానికి సిద్ధం కావాలి: పేలూరి రామారావు




చిలకలూరిపేట,మేజర్‌న్యూస్: సమస్యల సాధనకు ఐక్య పోరాటానికి సిద్ధం కావాలని శివప్రియ ఫ్లాట్స్ యజమానుల సంఘం నాయకులు పేలూరి రామారావు అన్నారు. శివప్రియనగర్‌లో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన పేలూరి రామారావు మాట్లాడుతూ 1998 సంవత్సరంలో 121/98 లేఅవుట్ అప్రూవల్ పొందిన తర్వాత సుమారు 600 మంది కొనుగోలు చేశారని తెలిపారు. . అప్పట్లో రోడ్డు, పార్కు స్థలాలు కూడా కేటాయించారన్నారు. ఇలా సుమారు 600 ప్లాట్స్ కు గాను కొందరు 90 ప్లాట్స్ ఆక్రమించి దున్ని వ్యవసాయం చేసుకోవడం, రిజర్వుడు స్థలం ఆక్రమించారని ఆరోపించారు. సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే ఉన్నతాధికారులను కలసి విజ్ఞాపన పత్రాలు అందజేసినట్లు వివరించారు. రానున్న రోజుల్లో సమస్యల పరిష్కారం కలిసి నడువనున్నట్లు, 60 అడుగుల రోడ్డు నిర్మాణం చేపట్టి అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు తమ న్యాయమైన పోరాటానికి మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలోకమిటీ సభ్యులు దివ్వెల సుబ్రహ్మణ్యం, పోపూరి వెంకటరమణ, నల్లూరి వెంకట మాధవ కృష్ణ, పావులూరి శ్రీనివాసరావు, దామర్ల రమేష్, ఎస్ కే నాగూర్ వలి తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు కోసం పిరమలై కల్లర్ కులస్థుల వినతి



చిలకలూరిపేట,మేజర్‌న్యూస్: రాష్ట్రంలో సుమారు 75 ఏళ్లుగా నివసిస్తున్నా ఎలాంటి గుర్తింపు లేదని, ఏపీ ప్రభుత్వం తమకు కుల ధ్రువీకరణ పత్రాలు కూడా మంజూరు చేయడం లేదని చిలకలూరిపేట పిరమలై కల్లర్ కుల సంఘం సభ్యులు మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావుకు విన్నవించారు. ఈ మేరకు ఆది వారం ప్రత్తిపాటికి వినతిపత్రం అందించారు. తమిళనాడు నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి మిఠాయిలు తయారుచేసి చిల్లర దుకాణాలకు వేస్తూ జీవనం సాగిస్తున్నామని వారు ప్రత్తిపాటికి తెలిపారు. పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలన్న, ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలన్న గుర్తింపు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రత్తిపాటి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ప్రత్తిపాటి పుల్లారావు ఈ విషయాన్ని తెదేపా అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే న్యాయం చేస్తామన్నారు.

## ఇచ్చిన హామీలే అడుగుతున్నాం అధికారంలోకి వచ్చి మర్చిపోతే ఎలా? ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు




రెంటచింతల, మేజర్‌న్యూస్: రెగ్యులైజేషన్, వేతనాల పెంపు, తక్షణమే బకాయిల చెల్లింపు తదితర సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించటం వల్లనే సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు దీక్షకు ఉపక్రమించాల్సి వచ్చిందని మండల సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు ఆరోపించారు.నిరసన కార్యక్రమాల్లో భాగంగా వారు పల్నాడు జిల్లా కేంద్రం నరసరా వుపేట లో సహచర ఉద్యోగులతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా సీఎం జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలను అధికారం లోకి రాగానే హామీలను మరిచి సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను మోసం చేశారన్నారు. సమాన పనికి సమాన వేతనం,పీఎఫ్,ఈఎస్ ఐ, రిటైర్మెంట్ 62 ఏళ్లకు పెంపు తదితర సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకుండా తమ చేత వెట్టిచాకిరీ చేయించుకుంటోందని, ఆ కారణం గానే తాము నిరసన కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను విద్యా శాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని, హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన ప్రకారం సమాన పనికి సమాన వేతనం కల్పించే దిశగా తక్షణం ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి తమ న్యాయపరమైన సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుం దని సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగి సైదులు తెలిపారు.

## కన్నా" సమక్షంలో.. "దేశం" తీర్థం పుచ్చుకున్న వ్యాపారస్తులు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఆర్యవైశ్య ప్రముఖులు, వ్యాపారవేత్తలు అన్నం బాలసుబ్రమణ్యం,యక్కల సతీష్, బల్లా నాంచారయ్య, వారి అనుచరులు మాజీ మంత్రి తెలుగుదేశంపార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీ నారాయణ సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. కన్నా, వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సత్తెనపల్లి మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, నాయకులు దూబగుంట్ల జానకి రామారావు, సర్వేపల్లి సీతారామాంజనేయులు పాల్గొన్నారు.

## రాజేష్ నాయుడుని కలిసిన కందుల శ్రీకాంత్



చిలకలూరిపేట, మేజర్ న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ యువ జన విభాగంపట్టణ అధ్యక్షునిగా నియమితులైన కందుల శ్రీకాంత్ ఆదివారం పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ ఇన్ ఛార్జి మల్లెల రాజేష్ నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. రాజేష్ నాయుడుకి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. ఈసందర్భంగా శ్రీకాంత్ కు రాజేష్‌నాయుడు మిఠాయి తినిపించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## రాజేష్ నాయుడుని కలిసిన బల్లేపల్లి అనిల్ బాబు



చిలకలూరిపేట రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట మండల యువజన విభాగం అధ్యక్షులుగా నియమితులైన గంగన్నపాలెం గ్రామానికి చెందిన బల్లేపల్లి అనిల్ బాబు ఆదివారం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేష్ నాయుడుని అనిల్‌బాబు పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనిల్‌బాబును రాజేష్ నాయుడు అభినందించారు. ఈకార్యక్రమంలో పార్టీ చిలకలూరిపేట మండల అధ్యక్షులు గుత్తా వేములయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కొనంకిలో రైతు క్షేత్ర ప్రదర్శన

పిడుగురాళ్ల రూరల్ మేజర్ న్యూస్: మండలంలోని కొనంకి గ్రామంలో దేవనపల్లి వెంకటేశ్వర్లు రైతు పొలంలో త్రిమూర్తి సీడ్స్ కంపెనీ వారి టిఎంపీహెచ్ 416 మిర్చి కొత్త రకంపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు.ఎజీఎం ఎం నరసరెడ్డి పాల్గొని తెగుళ్లను యాంటీ వైరస్‌ను తట్టుకుని అధిక దిగుబడి నిస్తుందన్నారు. త్రిమూర్తి సీడ్స్ స్వంత ఆర్ఎన్డి కలిగి ఏటా కొత్త రకాలను అందిస్తుందన్నారు.సేల్స్ మేనేజర్ వడితే శంకర్ నాయక్ మాట్లాడుతూ రైతులకు పంట మొదటి దశ నుండి చివరి వరకు సలహాలు,సూచనలు,జాగ్రత్తలు ఇవ్వడంలో ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిస్ట్రిబ్యూటర్లు పాల్గొన్నారు.

# ప్రేమ, పరోపకారమే క్రీస్తు నిజమైన సందేశం: ప్రత్తిపాటి




నాదెండ్ల, మేజర్‌న్యూస్: తోటివారిని ప్రేమించడం, పరోపకారమే క్రీస్తు నిజమైన సందేశమని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. నాదెండ్ల మండలం తూబాడులో నిర్వహించిన ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో ప్రత్తిపాటి, తోట రాజా రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి, ప్రేమతోనే సమాజం ప్రశాంతంగా ఉంటుందన్న ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచానికి అనుసరణీయమని అన్నారు. ప్రపంచంలో అన్ని మతాల సారాంశం ఒకటేనని, అన్ని మతాలను గౌరవించాల్సిన అవసరం ఉందని ప్రత్తిపాటి తెలిపారు. ఏసుక్రీస్తు యువతకు ప్రత్యేక సందేశం ఇచ్చారని, దాన్ని ప్రతిఒక్కరూ ఆచరించి శాంతి, ప్రేమకు నిలయంగా మారాలని ఆయన చెప్పారు. తొలుత గ్రామంలో పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన తెదేపా జెండాను ప్రత్తిపాటి, తోట రాజా రమేష్ ఆవిష్కరించారు. అనంతరం తూబాడు ఎస్సీ కాలనీలో నిర్వహించిన ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో జనసేన నాయకులతో కలిసి ప్రత్తిపాటి పాల్గొన్నారు. కేకు కోసి అందరికీ ప్రత్తిపాటి, తోట రాజా రమేష్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవులతో కలిసి ప్రత్తిపాటి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ మనం ఏ స్థితిలో ఉన్నా ఇతరులకు ఇతోధికంగా సాయమందించడమే క్రీస్తు మాటన్నారు. అందరూ క్రీస్తును ఆదర్శంగా తీసుకోవాలని ప్రత్తిపాటి అన్నారు. ఏసుక్రీస్తు కరుణ అందరిపై ఉండాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఏసు ప్రభువును స్మరించుకుంటూ క్రిస్మస్ వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. అనంతరం జనసేన నాయకులు తోట రాజా రమేష్ మాట్లాడుతూ యేసుక్రీస్తు బోధనలు ప్రజా శ్రేయస్సును పెంపొందించే విధంగా ఉంటాయని, తుబాడు గ్రామ ప్రజలందరికీ ముందుగా క్రిస్మస్ శుభాకాక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, నాదెండ్ల మండలం అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీలు ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి చెందగలం

**బీసీ నూతన జిల్లా, నియోజకవర్గ కమిటీ ఎన్నిక**





పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్: బీసీలందరూ ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి సాధించగలరని ఆయా సంఘాల నాయకులు పేర్కొన్నారు. పిడుగురాళ్ల పట్టణంలోని పిలుట్ల రోడ్డులో గల షాదీఖానాలో బీసీ సంఘాల ఆత్మీయ సమావేశం ఆదివారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి నూతన జిల్లా, నియోజక వర్గ కమిటీల ఎన్నిక జరిగింది. ముందుగా సమావేశ మందిరంలో పలువురు బిసి మహానుభావుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో బీసీ నాయకులు ప్రసంగించారు. రాష్ట్ర జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలు ఆర్థిక, సామాజిక, రాజకీయంగా వెనుకబాటుకు గురవుతున్నారన్నారు. ఎన్నికల ముందు రాజకీయ పార్టీలు బీసీల నామస్మరణ చేయటం ఆనవాయితీగా మారిందని, గెలుపొందిన తర్వాత బీసీలను పక్కన పెడుతున్నారు అన్నారు. అధిక శాతం ఉన్న బీసీలు రాజ్యాధికారం చేపట్టినప్పుడే వారి అభివృద్ధి జరుగుతుందని వక్తలు వ్యాఖ్యానించారు. దీనికోసం బీసీ కులాలన్నీ ఐక్యంగా ఉండాలని కోరారు. బీసీ కులాలను అభివృద్ధి బాటన నడిపించేందుకు ఆయా కులాల నాయకుల ఆధ్వర్యంలో కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. రాష్ట్రంలో మరో నాలుగు, ఐదు నెలల్లో ఎన్నికలు జరగనున్నాయని, ఆ ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యత ఇచ్చిన పార్టీకే మద్దతు ఇవ్వాలని నాయకులందరూ ముక్త కంఠంతో తీర్మానించారు. రాష్ట్రంలో బీసీల కుల గణన కలగానే మిగిలిపోయింది అన్నారు. అలాగే ఎన్నికల అనంతరం గెలిచిన పార్టీ బీసీల అభివృద్ధికి తోడ్పడేలా బీసీ కమిటీలు పనిచేయాలని పేర్కొన్నారు. అనంతరం బీసీ నూతన జిల్లా, నియోజకవర్గ కమిటీల ఎన్నిక నిర్వహించి నియామక పత్రాలు అందజేయడం జరిగింది.


ఈ సందర్భంగా పద్మశాలి సంఘం ఏర్పాటు చేసిన 2024 క్యాలెండర్, డైరీ ఆవిష్కరణను బీసీ సంఘం నాయకులు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వినాయక హాస్పిటల్ డాక్టర్ గుంటూరు నరేష్, బాదుగున్నల శ్రీను, అక్కినపల్లి బాలయ్య, ముప్పన వెంకటేశ్వర్లు, యామా మురళి, కంభంపాటి రాము, సామల హనుమంతరావు, మార్కెట్ యార్డు చైర్మన్ కొమెర వెంకటేశ్వర్లు, యరగాని లడ్డు( వెంకట్), కొక్కెర కొండలు, యడవల్లి కొండలు, నూర్ భాషా సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి దూదేకుల కాసిం సైదా, కర్పూరపు వెంకటేష్, కందులూరి శివయ్య, సలీం తదితర బిసి సంఘ నాయకులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో "బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ"



నరసరావుపేట మేజర్‌న్యూస్: నరసరావుపేట పట్టణంలో స్థానిక 33 వార్డ్ బరంపేటలో "బాబు ష్యూరిటీ – భవిష్యత్ గ్యారెంటీ" కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చెప్పిన తియ్యని మాటలు నమ్మి నట్టేట మునిగిపోయామంటూ జనం ఆవేదన వ్యక్తం చెందారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని నియోజకవర్గం మొత్తాన్ని శాసిస్తున్నాడని మండిపడ్డారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించినప్పటికీ నియోజకవర్గంలో కించిత్తు అభివృద్ధి కూడా చేయలేని ఎమ్మెల్యే ఉండి ఏంప్రయోజనమని ప్రశ్నించారు. మొన్నటికి మొన్న ఇదే బరంపేటలో ప్రభుత్వ భూముల్లో పాకలు వేసుకుని బతుకుతున్న పేదల్ని బలవంతంగా ఖాళీ చేయించి,వాటిని కబ్జా చేసేందుకు ప్రయత్నించాడన్నారు. ప్రజాస్వామ్యానికి ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి లాంటి వారు ప్రమాదమన్నారు. వచ్చే ఎన్నికల్లో సీటు వస్తుందో రాదో తెలియని దుస్థితి ఒకవైపు...సీటు ఇచ్చినా కనీసం డిపాజిట్లు కూడా దక్కుతాయో లేదోనన్న భయం మరోవైపు ఎమ్మెల్యేని వెంటాడుతోందన్నారు. అందుకే అందిన కాడికి దోచుకోవడం ప్రారంభించాడని, వందలాది ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమించుకుని వేల కోట్లు వెనకేసుకున్నాడన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడితేనే ప్రజాస్వామ్యబద్ధమైన పాలన రాష్ట్రంలో సాకారమవుతుందన్నారు. చంద్రబాబు ప్రజల అభ్యున్నతి కోసం ఆలోచిస్తే.. జగన్ రెడ్డి,ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి దోచుకోవడం,దాచుకోవడం గురించి మాత్రమే ఆలోచిస్తున్నారన్నారు. చంద్రబాబును గెలిపించుకుని, తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో మెరుగైన జీవితానికి పునాదులు నిర్మించుకుందామని కోరారు.

## పల్నాడు జిల్లా వైఎస్ఆర్సిపి యువజన జాయింట్ సెక్రటరీగా పవన్




మాచర్ల, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్సిపి పల్నాడు జిల్లా యువజన జాయింట్ సెక్రెటరీగా మాచర్లకు చెందిన మాచర్ల పవన్ కుమార్ నియమితుల య్యారు. ఈ మేరకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి నియామక పత్రం ను పవన్ కు అందజేశారు. పవన్ కుమార్ ను పలువురు అభినందించారు.

## జిల్లావైసీపీ యువజన కార్యదర్శి గా కోట శివకుమార్



వినుకొండ, మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లావై ఎస్ ఆర్ సి పి యువజన విభాగకార్యదర్శి గా పట్టణానికి చెందిన కోట శివకుమార్ ను నియమించినట్లు శివకుమార్ ఆదివారం తెలిపారు. రాష్ట్ర వై సి పి యువజనవిభాగం రాష్ట్ర అధ్యక్షులు బైరెడ్డి సిద్దార్థ రెడ్డి నియామక పత్రాన్ని అందజేసినట్లు శివకుమార్ తెలిపారు. ఎం ఎల్ ఏ బొల్లా బ్రహ్మ నాయుడు అశీస్సులు,మాచర్ల వై సి పి నాయకులు పిన్నెల్లి. వెంకట రామిరెడ్డి సహకారం తో కార్యదర్శి పదవి బాధ్యతలు అప్పగించటం జరిగిందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తానని శివకుమార్ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రముఖ నాయకులు శివకుమార్ కు అభినందనలు తెలిపారు

## నేడు కాశీనాయన స్వామి 28వ ఆరాధన మహోత్సవాలు



విజయపురిసౌత్, మేజర్‌న్యూస్: శ్రీ భగవాన్ కాశీనాయన స్వామి 28వ ఆరాధన మహోత్సవాలు విజయపు రిసౌత్ లోని టి జంక్షన్ సమీపంలో కాశీనాయన ఆలయం వద్ద నిర్వహిం చనున్నట్లు ఆలయ ధర్మకర్త వి.రంగా స్వామి ఆదివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ నేటి నుంచి మంగళ వారం వరకు 28వ ఆరాధన మహోత్సవాలు నిర్వహిం చనున్నట్లు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం పూజా ద్రవ్యములతో దేశాలమ్మ గుడి వద్ద కృష్ణానది నుండి జలబిందెలతో స్వామి వారికి నీళ్ళు,సాయంత్రం 6 గంటల నుంచి భగవాన్ శ్రీ కాశీనాయన స్వామి వారి పారాయణము,రాత్రి 11 గంటలకు "ఏకనామము",రాత్రి 12 గంటలకు జ్యోతి " ప్రజ్వలన" వెలిగించనునట్లు ఆయన పేర్కొన్నారు.26 తేదీ ఉదయం 4 గంటలకు పంచామృతాలతో శ్రీ సమర్థసద్గురు కాశీనా యన స్వామి కి అభిషేకాలు,ఉదయం 10 గంటలకు స్వామి వారికి " హెూమం",సాయంత్రం 4 గం.ల నుండి స్వామి వారి పల్లకి ఊరేగింపు జరప నునట్లు తెలిపారు.భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు.భక్తులు స్వామి వారిని దర్శించుకోవాలని ఆయన కోరారు.

## 83వ నిత్యావసర వితరణ




వినుకొండ, మేజర్‌న్యూస్: ప్రతి నెలా ఆర్థికము గా వెనుక బడిన బ్రాహ్మణ కుటుంబ ములను వినుకొండ బ్రాహ్మణ సేవా సమితి ఆదుకొనే దిశలో భాగముగా ఆదివారం జీవి.మాధవరావు కార్యాలయము నందు 8 నిరుపేద కుటుంబములకు బియ్యం నూతన వస్త్ర ములు బహుకరణ జరిగింది. ఈ నెలలో దాతలు అయిన చింతల చెర్వు రాఘవేంద్ర రావు, ఎస్. ఎస్. మల్లి ఖార్జున శాస్త్రీ ,దిట్టకవి శ్రీనివాసా చార్యులు, జూనూతుల చంద్ర మౌళి శాస్త్రీ , వామరాజు హనుమంతరావు, జొన్నా భట్ల సుదర్శన శర్మ , యడవల్లి శ్రీనివాస శర్మ, పుట్టం రాజు నారాయణ రావు,కురుగంటి నాగ భూషణం, సీతారామ మూర్తి , గాలి శ్రీనివాస రావు,పాలుట్ల రవికిరణ్ , దేవులపల్లి విశ్వనాధ శాస్త్రీ, సహాయ,సహ కారములతో 8 కుటుంబ ములకు బియ్యం, వస్త్ర బహుకరణ జరిగినది. ఈ కార్యక్రమంలో రఘు, సిహెచ్.భద్రయ్య మురలీధర్,చింత కుంట శంకరరావు, బాగవతుల రవి కుమార్, ధూళిపాళ్ళ నాగేశ్వర రావు, అనఘా సుబ్బారావు , భువనగిరి సుబ్రహ్మణ్యం , దేవులపల్లి విశ్వనాధ శాస్త్రీ జూనుతుల చంద్ర మోళి పాల్గొన్నారు.

# న్యాయవాదుల సెమీ క్రిస్మస్ వేడుకలు




వినుకొండ, మేజర్‌న్యూస్: న్యాయవాద సంఘ నూతన భవనంలో క్రిస్టియన్స్ అడ్వకేట్స్ ఫారం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనముగా నిర్వహించడమైనది ఈ కార్యక్రమానికి క్రిస్టియన్ అడ్వకేట్ ఫారం కన్వీనర్ ముట్లూరు ఎలీషా బాబు అధ్యక్షత వహించారు ఏ బి ఎం చర్చ్ రెవరెండ్ పత్రా ఫిలిప్ పాల్గొని క్రిస్మస్ సందేశము ఇచ్చారు ఈ కార్యక్రమానికి న్యాయవాద సంఘం అధ్యక్షులు చాగంటి వీరాంజనేయ చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొని క్రిస్మస్ సందేశాన్ని అందించారు సీనియర్ న్యాయవాది పి జే లూకా క్రిస్మస్ సందేశాన్ని అందించారు ఈ కార్యక్రమంలో ఏ జీ పి ఎం ఎన్ ప్రసాద్ గంధం వెంకటేశ్వర్లు న్యాయవాద సంఘ కార్యదర్శి కొత్తకోట హనుమంతరావు గంధం హరి ప్రసాద్ నేలపట్ల అశోక్ బాబు ఎం వి అప్పారావు తలారి ఆంజనేయులు నీలం శేఖర్ బాబు మల్లికార్జున రెడ్డి తిరుపతిరావు కోపల . దేవరాజ్, కుమార్ దూల్ల నాగరాజు ముట్లూరి చంటి వై చిరంజీవి బి నాగరాజు మహిళా న్యాయవాది గాయత్రి కాలేశ్వరం రెడ్డి నాగూర్ జూనియర్ సీనియర్ న్యాయవాదులు మరియు న్యాయవాది గుమస్తాలు కోర్టు సిబ్బంది కోర్టు కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు కార్యక్రమానికి కాలింగ చెన్నయ్య వందన సమర్పణ అనంతరం ప్రేమ విందు నిర్వహించారు ప్రత్యేక పాట నీలం శేఖర్ బాబు ఆలపించారు

## ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన



వినుకొండ, మేజర్‌న్యూస్: : పేదవాడికి ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో బీదచేంజ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజలనుండి విశేష స్పందన లభించింది. మండలంలోని చినకంచర్ల గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం సర్పంచ్లు పూరేటి నాగేశ్వరరావు, పాపసాని విజయలక్ష్మి బాబారావులు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిదులు మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబానికి వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. విజయవాడ హెల్ప్ హాస్పిటల్ వారి సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి, శివప్రసాద్ లు పాల్గొని 110 మందికి వైద్య పరిక్షలు నిర్వహించారు. మెరుగైన వైద్యం కోరకు 20 మందిని అసుపత్రికి సిఫార్సు చేయడమైనదని తెలిపారు. ఈకార్యక్రమంలో పాపసాని సురేష్, పూరేటి నాగరామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## 13వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె



వినుకొండ, మేజర్‌న్యూస్: పట్టణం లోని సురేష్ మహల్ వద్ద అంగన్వాడీల సమ్మె 13వ రోజుకు చేరుకున్నాయి . రోడ్డుపై ఒంటి కాలు మీద నిలబడి సమ్మె చేశారు 13 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వంలో ఇంత మంది అంగ న్వాడీలు రోడ్డుపైకి తీసుకొచ్చినందుకు వారికి ఏమాత్రం కనికరం లేదా అందరూ నా అక్క చెల్లెలు నా అక్క చెల్లెమ్మలు అనే ముఖ్యమంత్రి అంగ న్వాడీలు అక్క చెల్లెలు కారా ఎందుకు అనిపించడం లేదా వాళ్ళ బాధలు అసలు ఎప్పుడైనా ఒక్కసారి అయినా అంగనవాడి సెంటర్ నైనా చూశారా ఎంతమంది వచ్చినా అంగనవాడి సెంటర్లో టీచర్ ఆయా నిర్వహించే బాధ్యత ఎవరు నిర్వహించలేరు ఆ సంగతి అర్థమయ్యే స్థితిలో ముఖ్య మంత్రి లేకపో వడం నిజంగా మా దౌర్భాగ్యం ఈరోజు కార్యక్రమంలో సిఐటియు నుండి , ప్రసన్న కుమారి, నాగజ్యోతి, కృష్ణకుమారి, సుజాత, ఆంజనేయులు, నాసర్ బి, ఏఐటీయూసీ నుండి పి. ఉమాశంకరి, రమాదేవి, పద్మ, ఉమామ హేశ్వరి, సిఐటియు. నుండి రంగా, లక్ష్మి ,శ్రీదేవి, మొదలైన వారు పాల్గొని నిరసన తెలిపారు.

## పేదింటి అమ్మాయి.. ఎస్సైగా ఎంపిక

రెంటచింతల, మేజర్‌న్యూస్: రెంటచింతలకు చెందిన ఓ పేద కుటుంబం అమ్మాయి ఎస్సై ఉద్యోగాన్ని సాధించింది.ప్రభుత్వ వసతి గృహంలో వంట మనిషిగా పనిచేస్తున్న షేక్ జాన్ కూతురు మస్తాన్ బి (25) గత నెలలో పోలీసు ఉద్యోగ పరీక్షలు రాసింది. నేడు ఎంపిక పరీక్షల్లో ఆమె పోలీస్ ఉద్యోగానికి ఎంపిక కావడంతో ఆమె కుటుంబ సభ్యులతో పాటు, బంధువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మస్తాన్ బి రెంటచింతల లోని సాగర్ మొత్తం జూనియర్ కళాశాలలో ఎంపీసీ గ్రూపులో ఇంటర్మీడియట్ పూర్తి చేసింది.

# వినుకొండలో రాష్ట్ర స్థాయి క్రీస్తు గానాలహరి పోటీ



వినుకొండ, మేజర్‌న్యూస్: ప్రచురణార్థం ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో జీవన జ్యోతి సేవా సంస్థ ఆధ్వర్యంలో 22వ తారీకు నుండి 24 వ తారీకు వరకు జాషువా కళాపరాంగణం వినుకొండ నందు రాష్ట్ర స్థాయి క్రీస్తు గానాల హరి పోటీ కార్యక్రమాలు రెండో రోజు సిలువ దారి పౌరాణిక పద్య నాటకం చూపరులను ఆకట్టుకుంది తర్వాత ఏర్పాటుచేసిన బాలనాగమ్మ నాటకంలో ఫకీర్ వేషం తో ముత్తినేని గిరిబాబు తన ఆవ భావాలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు తర్వాత దేవ నర్తకి నాటకంలో నెల్లూరు భానుమతి జంటగా ,రాజు ఆర్టీసీ భవానిగా నటిస్తూ తన గానంతో ఆకట్టుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీవీ6 ఎండి నిరంజన్ యాదవ్ కళాకారులను మెమొంటోలతో సత్కరించారు కార్యక్రమంలో సమస్త అధ్యక్షులు నందా వెంకట్రావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ కళాకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకున్నప్పుడే ఇలాంటి సంస్కృతి కార్యక్రమాలు మరెన్నో చేస్తారని తద్వారా కళాకారులను జీవన ఉపాధి దొరుకుతుందని తెలియజేస్తూ ఈరోజు క్రీస్తు జననం సత్య హరిచంద్ర పద్య నాటకాలతో జయహెూ జగనన్న అనే పేరుతో ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాలు ముగుస్తాయని తెలియజేశారు కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రెడ్డి బోయిన చిన్న మరియు మాచర్ల చెందిన మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంజి చిన్న ఏసోబు దాసు గుంటూరు యార్డ్ డైరెక్టర్ డాలర్ ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# APPSC GROUP-II SYLLABUS FOR SCREENING AND MAIN EXAMINATION

**APPSC GROUP-II**

**SYLLABUS FOR SCREENING TEST**

**GENERAL STUDIES AND MENTAL ABILITY (150M)**

**INDIAN HISTORY (30M)**

**Ancient History:** Salient features of Indus Valley Civilization and Vedic age - Emergency of Buddhism and Jainism - Mauryan Empire and Gupta Empire: Their administration, Socio-Economic and Religious Conditions, Art and Architecture, Literature - Harshavardhana and his Achievements.

**Medieval History:** The Chola Administrative System - Delhi Sultanate and The Mughal Empire:Their Administration, Socio-Economic and Religious Conditions, Art and Architecture, Language and Literature - Bhakti and Sufi Movements - Shivaji and the rise of Maratha Empire - Advent of Europeans.

**Modern History:** 1857 Revolt and its Impact - Rise and Consolidation of British Power in India - Changes in Administration, Social and Cultural Spheres - Social and Religious Reform Movements in the 19th and 20th Century - Indian National Movement: it's various stages and important contributors and contributions from different parts of the country - Post Independence Consolidation and Reorganization within the country.

**GEOGRAPHY (30M)**

**General and Physical Geography:** The Earth in our Solar System - Interior of the Earth - Major Landforms and their features - Climate: Structure and Composition of Atmosphere - Ocean Water: Tides, Waves, Currents - India and Andhra Pradesh: Major Physiographic features, Climate, Drainage System, Soils and Vegetation - Natural Hazards and Disasters and their Management.

**Economic Geography of India and AP:** Natural resources and their distribution - Agriculture and Agro based Activities - Distribution of Major Industries and Major Industrial Regions. Transport, Communication, Tourism and Trade.

**Human Geography of India and AP:** Human Development - Demographics - Urbanization and Migration - Racial, Tribal, Religious and Linguistic groups.

**INDIAN SOCIETY (30M)**

**Structure of Indian Society:** Family, Marriage, Kinship, Caste, Tribe, Ethnicity, Religion and Women

**Social Issues:** Casteism, Communalism and Regionalisation, Crime against Women, Child Abuse and Child Labour, Youth Unrest and Agitation

**Welfare Mechanism:** Public Policies and Welfare Programmes, Constitutional and Statutory Provisions for Schedule Castes, Schedule Tribes, Minorities, BCs, Women, Disabled and Children.

**CURRENT AFFAIRS (30M)**

Major Current Events and Issues pertaining to
- International,
- National and
- State of Andhra Pradesh



**MENTAL ABILITY (30M)**

**Logical Reasoning (Deductive, Inductive, Abductive):** Statement and Assumptions, Statement and Argument, Statement and Conclusion, Statement and Courses of Action.

**Mental Ability:** Number Series, Letter Series, Odd Man out, Coding - Decoding, Problems relating to Relations, Shapes and their Sub Sections.

**Basic Numeracy:** Number System, Order of Magnitude, Averages, Ratio and Proportion, Percentage, Simple and Compound Interest, Time and Work and Time and Distance. Data Analysis (Tables, bar diagram, Line graph, Pie-chart).

**SYLLABUS FOR MAIN EXAMINATION**

**PAPER –I (150M)**

**SECTION- A**

**SOCIAL AND CULTURAL HISTORY OF ANDHRA PRADESH.(75M)**

1. **Pre - Historic Cultures -** The Satavahanas, The Ikshvakus: Socio - Economic and Religious Conditions, Literature, Art and Architecture - The Vishnukundins, The Eastern Chalukyas of Vengi, Andhra Cholas: Society, Religion, Telugu Language, Art and Architecture.
2. Various Major and minor dynasties that ruled Andhradesa between 11th and 16th centuries A.D. - Socio - Religious and Economic Conditions, Growth of Telugu Language and Literature, Art and Architecture in Andhradesa between 11th to 16th centuries A.D.
3. **Advent of Europeans -** Trade centers - Andhra under the Company - 1857 Revolt and its Impact on Andhra - Establishment of British Rule - Socio - Cultural Awakening, Justice Party/Self Respect Movement - Growth of Nationalist Movement in Andhra between 1885 to 1947 – Role of Socialists - Communists - Anti-Zamindari and Kisan Movements - Growth of Nationalist Poetry, Revolutionary Literature, Nataka Samasthalu and Women Participation.
4. **Origin and Growth of Andhra Movement** - Role of Andhra Mahasabhas - Prominent Leaders - Events leading to the formation of Andhra State 1953 - Role of Press and News Papers in the Andhra Movement - Role of Library Movement and Folk and Tribal Culture.
5. **Events leading to the Formation of Andhra Pradesh State -** Visalandhra Mahasabha - States Reorganization Commission and its Recommendations **-** Gentlemen Agreement - Important Social and Cultural Events between 1956 to 2014.

**SECTION – B**

**INDIAN CONSTITUTION (75M)**


6. **Nature of Indian Constitution -** Constitutional Development - Salient features of Indian Constitution - Preamble - Fundamental Rights, Directive Principles of State Policy and their relationship - Fundamental Duties - Amendment of the Constitution- Basic Structure of the Constitution.
7. Structure and Functions of Indian Government - Legislative, Executive and Judiciary - Types of Legislatures: Unicameral, Bicameral - Executive - Parliamentary - Judiciary - Judicial review - Judicial Activism.
8. Distribution of Legislative and Executive Powers between the Union and the States; Legislative, Administrative and Financial Relations between the Union and the States - Powers and Functions of Constitutional Bodies - Human Rights Commission - RTI - Lokpal and Lok Ayukta.
9. **Center-State Relations** - Need for Reforms - Rajmannar Committee, Sarkaria Commission, M.M.Punchchi Commission - Unitary and Federal features of Indian Constitution - Indian Political Parties - Party System in India - Recognition of National and State Parties - Elections and Electoral Reforms - Anti-Defection Law.
10. **Centralization Vs Decentralization -** Community Development Programme - Balwant Rai Mehta, Ashok Mehta Committees - 73rd and 74th Constitutional Amendment Acts and their Implementation.

# రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసమే చంద్రబాబు శ్రమ: మాజీ మంత్రి ప్రత్తిపాటి



చిలకలూరిపేట మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, భవిష్యత్ కోసమే ప్రతిక్షణం శ్రమిస్తున్న చంద్రబాబు కష్టాలను పంటి బిగువున భరిస్తున్నారని మాజీమంత్రి, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఉండవల్లిలోని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నివాసంలో 3రోజుల పాటు జరిగిన చండీ యాగం, సుదర్శన నారసింహ హెూమంలో భాగంగా చివరిరోజు ప్రత్యేక యాగాలు, పూజలు నిర్వహించారు. శతచండీ పారాయణ ఏకోత్తర వృద్ధి మహాచండీ యాగం, సుదర్శన నారసింహ హెూమాల క్రతువు ఆదివారంతో ముగిసింది. పూర్ణాహుతిలో చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు, కుటుంబసభ్యులు, తెదేపా నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. జగన్‌రెడ్డి పాలనలో అన్నివిధాలా నష్టపోయిన నవ్యాంధ్రను ప్రగతి బాట పట్టించాలని, పోయిన పేరు ప్రఖ్యాతులు తిరిగి తీసుకుని రావాలని అహరహం ఆలోచిస్తున్న ఏకైక వ్యక్తి చంద్రబాబు మాత్రమేనని ప్రత్తిపాటి పేర్కొన్నారు. వ్యక్తిగతంగా తాను ఎన్ని కష్టాలు ఎదుర్కొన్నా ఇప్పుడు కూడా ధర్మ పరిరక్షణ, ప్రజా క్షేమం ఆకాంక్షిస్తునే చంద్రబాబు హెూమం నిర్వహించారని తెలిపారు. ఆ యాగంలో తానూ పాల్గొన్న సందర్భంగా చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలు, పాడిపంటలతో సుభిక్షంగా ఉండి, తెదేపా ప్రభుత్వం రావాలని కోరుకున్నట్లు తెలిపారు ప్రత్తిపాటి. ప్రజలంతా కోరుకుంటున్న ఆ మార్పు మరో మూడు, నాలుగు నెలల్లోనే తప్పక సాకారం అవుతుందని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు షేక్ కరిముల్లా , నాతాని ఉమా మహేశ్వర రావు , ఇనగంటి జగదీష్ ,చిట్టాబర్తిన చిట్టిబాబు బుచ్చిబాబు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# దాచేపల్లిలోని జగనన్న కాలనీలో ఎమ్మెల్యే కాసుమహేష్‌రెడ్డి ఇళ్ళపట్టాల పంపిణీ కార్యక్రమ దృశ్యాలు













## 5000మంది కార్యకర్తలతో టిడిపిలో చేరిన వరప్రసాద్




పెదకూరపాడు,మేజర్‌న్యూస్: 5000మంది కార్యకర్తలతో భారీ ర్యాలీగా మాజీ ఎంపీపీ మాజీ జీడీసీసీ బ్యాంకు డైరెక్టర్ నెల కుదిటి వరప్రసాద్(బుజ్జి) టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరితోపాటు కంచేటి సాయిబాబు, దండ నాగేంద్రలకు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ తన భవిష్యత్తు ప్రణాళిక టిడిపి తోనే మొదలవుతుందని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. గ్రామగ్రామాన వరప్రసాద్ రాకతో టీడీపీలో సందడి నెలకొంది. వరప్రసాద్ అభిమానులు తన ఆదేశాల మేరకు గ్రామాల్లో టిడిపి బలోపేతన కృషి చేస్తామని గెలుపు కోసం అహర్నిశలు పనిచేస్తామని నియోజకవర్గ ప్రజలు తమ భావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం సాయిబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో టిడిపి పార్టీ అభివృద్ధికి నియోజకవర్గ ఇన్చార్జి సహకారంతో పార్టీ గెలుపు కోసం పనిచేస్తానని ఆయన అన్నారు.

దండ నాగేంద్ర మాట్లాడుతూ కష్టపడి పనిచేసే వాళ్ళకి ఎక్కడైనా గుర్తింపు లభిస్తుందని కష్టపని పని చేసిన మమ్మల్ని బహిష్కరించిన పార్టీకి తగిన బుద్ధి చెబుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రతెదేపా అధ్యక్షులు అచ్చయ్య నాయుడు టిడిపి జిల్లా ఇంచార్జ్ జీవి ఆంజనేయులు పెదకూరపాడు నియోజకవర్గఇన్చార్జి కొమ్మలపాటి శ్రీధర్ పాల్గొన్నారు.

## కుట్టు మిషన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పిఆర్కె

మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: పూజిత మహిళా సొసైటీ ఆఫ్ సోషల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో పలువురు మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ కార్యక్రమం పట్టణంలోని నరిశెట్టి కళ్యాణ మండపంలో ఆదివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వవిప్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హాజరై కుట్టుమిషన్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పట్టణానికి చెందిన పలువురు మహిళల సౌకర్యార్థం పూజిత మహిళా సొసైటీ ఆఫ్ సోషల్ డెవలప్మెంట్ వారు కుట్టు మిషన్లను అందించడం హర్షణీయమన్నారు. తద్వారా మహిళల ఆర్థిక సాధికారత సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్నఏసోబు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన కార్యదర్శి బోయ రఘు రామిరెడ్డి, పట్టణ వైఎస్ఆర్సిపీ అధ్యక్షులు పోలా శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎర బోతుల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

